


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



నిజామాబాద్

కామారెడ్డి

బుధవారం 30 జూలై 2025 8 పేజీలు


## ప్రతి మహిళను ఆర్థికంగా సామాజికంగా


# బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### - జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి సీతక్క

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలోని ప్రతి మహిళను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి కళ్యాణ మండపంలో దోమకొండ, బీబీపెట్ మండలాల్లోని లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ, అదనపు సభ్యుల చేర్పు లేఖలను రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ సలహాదారు ( ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీ సంక్షేమం) షబ్బీర్ అలీ లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా దోమ కొండ మండలంలోని 352 మంది లబ్ధిదారులకు, బీబీపేట్ మండంలోని 555 మంది లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ, అదనపు సభ్యుల చేర్పు లేఖల పంపిణీ చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లా డుతూ 2004 నుండి 2014 వరకు పేద వారికి ప్రభుత్వం రేషన్ కార్డులను అందించిందని, తిరిగి ఈ రోజు పంపిణీ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు (మిగతా 2లో)





## ఆరోగ్య కార్యక్రమాలను

# పకడ్బందీగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య- బిక్కనూర్**

ఆసుపత్రి పరిధిలో ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి,ఏఎన్సి చెకప్, తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిధిలో తరచు ఫీవర్ సర్వే నిర్వహించాలని,ఎక్కడైనా డెంగ్యూ వంటి వ్యాధులు నిర్ధారణ అయితే వెంటనే వైద్యులను అప్రమత్తం చేసి మెడికల్ క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. ఆశాల ద్వారా ఏఎన్సి చెకప్, పిల్లల ఆరోగ్య సంరక్ష సక్రమంగా ఉండాలని, మండలంలో ఎక్కడ నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ పనులు సక్రమంగా జరగాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహించే రోజువారీ కార్యక్రమాలను (మిగతా 2లో)

## గిరిజన హక్కుల కోసం

# కాంగ్రెస్ కట్టుబడి ఉంది

### - ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**నిజామాబాద్ సూర్య ప్రతినిధి**

గిరిజన హక్కుల కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని హరిత హోటల్‌లో ఆదివాసి-గిరిజన కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, బెల్లయ్య నాయక్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, "జల్ - జమీన్ - జంగల్" (నీరు, భూమి, అటవీ వనరులు) పైన గిరిజన హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ గట్టిగా నిలుస్తోందన్నారు. గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. "ప్రధానిగా రాహుల్ గాంధీని చూడటం మనందరి కల. ఆ కలను నెరవేర్చేందుకు కార్యకర్తలు సైనికులలా పని చేయాలి" అని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం (మిగతా 2లో)






## ప్రజల ఆరోగ్య పరిరక్షణ

# బాధ్యత డాక్టర్లదే

### - వైద్యాధికారులతో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### - మాక్లూర్ లో విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా పాలనాధికారి

**సూర్య మాక్లూర్**

ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యాధికారులదేనని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం ఆయన మాక్లూర్ మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి సెంటర్, (మిగతా 2లో)

## వ్యవసాయ కళాశాల

# నిర్మాణానికి స్థల పరిశీలిన

**సూర్య-బాన్సువాడ**

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ వ్యవసాయ కేంద్రంలో బిఎస్సి అగ్రికల్చర్ కళాశాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం స్థల పరిశీలన గావించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ బిఎస్సీ అగ్రికల్చర్ కోర్సుకు సంబంధించిన కళాశాల భవనం అధునాతనంగా నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తరగతి గదులు, ప్రయోగశాల, గ్రంథాలయం, పరిశోధన కేంద్రం మరియు ఇతర సౌకర్యాలు సమగ్రంగా ఉండేలా రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, పరిశోధన కేంద్రం అధికారి సుమతా పరమేశ్వరి, రుద్రూర్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య

బుధవారం 30 జూలై 2025

# ప్రతి మహిళను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా ఇంట్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరుగుతు ఒదని, దీని ద్వారా ఒక్క బియ్యం కొరకు పెట్టే ఖర్చు ఎంత తగ్గుతుందో ఒక సారి ఆలోచించుకోవాలని అన్నారు. పేదల కడుపు నింపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని. మూడు నెలలకు సరిపడా సరుకులు ముందస్తు గానే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, వడ్డీలేని రుణాలు అన్ని కేవలం మహిళల పేరిట మాత్రమే ఇవ్వడం జరుగుతుందని. మహిళలు సంతోషంగా ఉంటేనే సమాజం, కుటుంబం బాగుంటుందని భావించి ప్రభుత్వం ఏర్పడ్డ మొదటగా చేతిలో చిల్లీ గవ్వ లేక పోయిన చదువుకో డానికి, పనులకు వెళ్లే అడ కూతుళ్ళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామనీ, దేశంలో ఎక్కడ లేని విధంగా పెద్దింటి బిడ్డల కోసం 500 లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ప్రస్తుతం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ భారం పడకుండా 26 వేల కోట్ల రూపాయలు ఇస్తున్నామని, కోటి రూపాయలు స్త్రీ నిధి అందిస్తున్నామని, ఈ డబ్బులను వృధా చేసుకోరాదని అన్నారు. మహిళా సంఘంలో ఎవరైన ఆపతిలో ఉంటే వారికి ఆ సమయంలో వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు , ప్రదవశాత్తు మహిళ చనిపోయే వారికి 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి వరకూ చనిపోయిన వారికి 40 కోట్ల రూపాయలను, ప్రతిఒక్కరికి 10 లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. మహిళా సంఘంలో రుణం తీసుకున్న తర్వాత అనుకొని కారణాలతో మహిళా చనిపోతే ఆ రుణభారం వారి కుటుంబాలపై పడకుండా 2 లక్షల రూపాయలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని, అదే విధంగా 60 ఏండ్లు దాటిన మహిళకు, 15 సంవత్సరాలు దాటిని బాలికలకు మహిళా సంఘంలో సభ్యులుగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని. ఇళ్లు కట్టుకునే ఆర్థిక స్థోమత లేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం కూడా ఇప్పిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల మహిళలకు



ప్రతి నెల అద్దె బస్సుల రాబడిని అందించడం జరిగిందని అంతేకాకుండా కుట్టు మిషన్ పై ఆధారపడిన వారికి స్కూల్ యూనిఫామ్ పని అప్పగించడం, పెట్రోల్ బ్యాంకులు ఇప్పించడం జరుగుతుందని, ప్రభుత్వం ఏదైనా పేదలకు రేషన్ కార్డు ద్వారా బియ్యం పంపిణీ చేయడం ఆగకూడదని గతంలోనే చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. తల్లి దండ్రుల లేని పిల్లకు మిషన్ వాత్స్యాల కార్యక్రమం కింద నెలకు సబ్సిడీ అందిస్తున్నామని, ఆరోగ్య శ్రీ అవకాశం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు.షబీర్ అలీ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ దాదాపు 13 సంవత్సరాల తరువాత నూతన రేషన్ కార్డులు దాదాపు 4 వేల పైన పంపిణీ చేయడం జరిగిందని, కొత్తగా పిల్లల పేర్లు రేషన్ కార్డులలో జమ చేయడం జరిగిందని, ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పటికప్పుడు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు, ఇది ఇందిరమ్మ రాజ్యమని అందరి సంక్షేమం కొరకు పని చేస్తుందని అన్నారు. లబ్దిదారులందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని, భారత దేశంలో ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ లేదని ఒక్క తెలంగాణ లోనే సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు, ప్రభుత్వం ఏర్పడ్డ కొంత కాలంలోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, మహిళలు కోటీశ్వరులను చేయాలని పెట్రోల్ పంపులు, ఉచిత రవాణా సదుపాయం కల్పించామని, 5 లక్షలు ఇంటి నిర్మాణం కొరకు ఇస్తున్నామని, ఇళ్ల మంజూరులో చిన్న చిన్న సమస్యలతో కొందరు లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వారి పట్ల సానుకూలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మండలం ఆర్థికంగా వెనుకబడి ఉందని 85 శాతం మహిళలు బీడీ కార్మికులకు ఉన్నారని, వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమలో చివరిగా అనాథ పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులను, నూతన లబ్ధిదారులకు రేషన్ కార్డులను, బ్యాంకు లింకేజి 45 సంఘాలకు 5 కోట్లు, స్త్రీనిధి ఒక కోటి రూపాయల చెక్కులను పంపిణీ చేసి వన మహోత్సవం కార్యక్రమలో భాగంగా మంతులు, కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్, డిఆర్డిఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణ బాధ్యత డాక్టర్లదే

(మొదటి పేజీ తరువాయి)

మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్, శాఖా గ్రంథాలయం,సబ్ పోస్టాఫీస్ తదితర కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఇంది రమ్మ ఇళ్ళ ప్రగతి గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ముందుగా మాక్లూర్ పీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు.ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీబీపీ,షుగర్ ,రక్తపోటు తదితర వ్యాధుల నిర్ధారణ కోసం సగటున ప్రతిరోజు ఎన్ని రక్తపరీక్షలు జరుపుతు న్నారు,వాటి ఫలితాలను ఎలా తెలియజేస్తున్నారని ప్రశ్నించారు.రక్త పరీక్షల నిర్వహణ వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు.ప్రభుత్వ బడులు,వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో పిల్లల రక్త నమూనాలను సైతం సేకరించాలని,పీ .హెచ్.సీలలో పరీక్షలు జరిపి వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన విద్యార్థులకు మెరుగైన చికిత్సలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యాక్సినేషన్,టీబీ నిర్ధారణ పరీక్షలు శత శాతం జరిగేలా చూడాలన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పాముకాటు మందు,ఇతర అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండాలని సూచించారు.వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.పీ హెచ్ సీతో పాటు దీని పరిధిలోని ఆరు సబ్ సెంటర్ల ద్వారా అందించాల్సిన వైద్య సేవలు పక్కాగా ప్రజలకు అందేలా పర్యవేక్షణ జరపాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే, వాటిని వెంటనే సరిదిద్దుకోవాలని, ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించే గురుతర బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ హితవు పలికారు. మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ఒకవేళ ఇలాంటి దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకుంటే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల ఆ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.అనంతరం కలెక్టర్ అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని,కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గోడౌన్ వద్ద ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును ప్రదర్శించడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.కాగా,శాఖా గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించిన సమయంలో అది మూసి ఉండడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించి,లైబ్రరీ ఎందుకు తాళం వేసి ఉందని నిలదీశారు. జిల్లాలోని 24 గ్రంథాలయాలు సమయ పాలన పాటించేలా పర్యవేక్షణ జరపాలని, ఇకనుండి రోజువారీ నివేదికను తనకు పంపాలని ఆదేశించారు. లైబ్రరీని తెరిపించి,అందుబాటులో ఉన్న పత్రికలు,పుస్తకాలు, మ్యాగజైన్స్,పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను కలెక్టర్ పరిశీలించారు.ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అన్ని గ్రంథాలయాలు తెరిచి ఉండేలా చూడాలన్నారు. అనంతరం సబ్ పోస్టాఫీస్ ను సందర్శించిన కలెక్టర్,ఆసరా పెన్షన్లు పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు.నగదు కొరత నెలకొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ,లబ్దిదారులకు సకాలంలో పెన్షన్ మొత్తాలను అందజేయాలని సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శిని వాకబు చేశారు. మంజూరీలు పొందిన ప్రతి లబ్దిదారు ఇంటి నిర్మాణం చేపట్టేలా ప్రోత్సహించాల ని,క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ అవసరమైన వారికి ఐకేపీ ద్వారా రుణం అందేలా చొరవ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంబడి మెడికల్ ఆఫీసర్ రవి శంకర్,ఆయుష్ మెడికల్ ఆఫీసర్ వరలక్ష్మి, మండల విద్యాధికారి సత్యనారాయణ,కార్యదర్శి రాకేష్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రిజిస్టర్లలో నమోదు చేయడంతో పాటు వాటిని ధృవీకరించాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం కాకుండా చూడాలని, ఇసుక, మొరం కొరకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, డిప్యూటీ వైద్యాధికారి ప్రభుకిరణ్, ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు, పి హెచ్ సి వైద్యురాలు మహాలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు

# గిరిజన హక్కుల కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

గిరిజన హక్కులను కాలరాస్తోందని, పెట్టుబడిదారుల లాభాల కోసం గిరిజన ప్రాంతాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్న దుష్ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసులు అమాయకులని, వారి అస్తిత్వం ప్రమాదంలో ఉందని తెలిపారు. మను వాద శక్తులు గిరిజనులపై తమ ఆలోచనలను రుద్దే ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసుల పక్షాన కట్టుబడిగా పనిచేస్తోందని, ఇందిరాగాంధీ హయాం నుంచే కాంగ్రెస్ పార్టీ గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో 90 శాతం కుల గణన సర్వే పూర్తయిందని, దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిందని తెలిపారు. గిరిజనులు తమ హక్కుల కోసం సంఘటితమవాల్సిన అవసరం ఉందని, అటవీ హక్కుల చట్టంను కాంగ్రెస్ తెచ్చిందని గుర్తుచేశారు. విద్యకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని గిరిజనులకు సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని, ఇకపై మిగతా హామీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. శిక్షణ పొందిన కార్యకర్తలు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడం వరకు పోరాటం ఆపకూడదని పిలుపునిచ్చారు.

## జంగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సూర్య రాజంపేట



రాజంపేట మండలానికి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) జంగంపల్లిలో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో మెడికల్ సిబ్బంది హాజరు, ఔషధాల నిల్వ, రోగులకు అందుతున్న సేవల గురించి సమీక్షించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఆయా సిబ్బందిని కోరారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా వసతులు కల్పించాల్సిందిగా సూచనలు జారీ చేశారు. ఈ తనిఖీలో వైద్య అధికారులు, ఆషా వర్కర్లు, గ్రామస్థులు హాజరై వివరాలను కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్. సీసీ చలపతి మండల వైద్యురాలు మహాలక్ష్మి. సిబ్బంది పాల్గొన్నారు.

# నాగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని లిఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్య నారాయణ వీక్లీ బజార్ బోయి గల్లీలోని శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా బోయిగల్లీ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా స్వాగతించి, సంప్రదాయ పద్ధతిలో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు హిందూ పండుగ సంప్రదాయాలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం బిజెపి అధికారంలోకి వచ్చాక హిందూ దేవాలయాల పునరుద్ధరణ జరుగుతుందని, హిందూ ధర్మం యొక్క ఖ్యాతి ప్రపంచదేశాల వరకు మారు మ్రోగుతుంది అన్నారు. నాగేంద్రుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో,సమాజంలో శాంతి, సమృద్ధి కలగాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, పూజ కార్యక్రమాలను శ్రద్ధాభక్తులతో పాటించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పెళ్లి ముహూర్తాలు సందడి మొదలైంది...!

**- పెళ్లిళ్ల సందడితో అందరికీ ఉపాధి దొరకనున్నది - కొండంబోట్ల రాజేశ్వర శర్మ...!**

**సూర్య ఎల్లారెడ్డి**

మళ్లి పెళ్లి శుభ ముహుర్ధాలు మొదలయ్యాయని వివాహాది శుభాకార్యాలకు శ్రావణమాసం. సిద్ధమైందని సోమవారం వేద బ్రాహ్మణులు కొండ బొట్ల రాజేశ్వర శర్మ సూర్య మేజర్ న్యూస్ కు మంగళ వారం తెలిపారు ఆయన మాట్లాడుతూ మూడాలతో నిలిచిపోయిన పెళ్లిళు ఈ వారం నుంచి మొదలైనాయి అని అన్నారు. ఈ నెల 25 నుంచి పెళ్లి బాజాలు మోగను న్నాయి మొన్నటి వరకు మూడాలతో నిలిచిపో యిన పెళ్లిళ్లు ఇక శ్రావణమాసంలో ముహూ ర్తాలు మొదలయ్యాయి శుభకార్యాలు శ్రావణ మాసం అందరికీ అనుకూలమైన రోజులని అన్నారు శ్రావణమాసం కావడంతో కావడంతో ఈ నెలలో 29, 30, 31 తేదీలు కలుపుకుని ఆగస్టు 1,3,5, 7, 8. 1. 10. 11. 12, 13, 14. 17 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నట్లు తెలిపారు సెప్టెంబర్ 21 వరకు





భాద్రపద మాసం ఉంటుంది. ఇది మాసం అయినందున శుభముహూర్తాలు ఉండవు. తిరిగి సెప్టెంబర్ 28 నుంచి మంచి రోజులు ప్రారంభ మవుతాయి. సెప్టెంబర్ నెలలో 24, 26, 27, 28 తేదీల్లో మంచి రోజులు అలాగే, అక్టోబర్, నవంబర్ నెలల్లో కూడా ముహూర్తాలు బాగానే ఉన్నాయి వేద పండితులు కొండం బొట్ల రాజే శ్వర శర్మ తెలిపారు అక్టోబర్ నెలలో 1,2,3,4.8.10.11, 12, 22, 24, 29, 30, తేదీల్లో ముహూర్తాలు ఉండగా, నవంబర్ నెలలో 1, 2, 7, 8, 12, 13, 15, 22,21,267, 29, 30 తేదీల్లో మంచి గడియలు ఉన్నాయి. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి 6వ తేది వరకు శు భముహూర్తాలు లేవు.అని అన్నారు.శ్రావణంలో ఆధ్యాత్మిక శోభ చేకూర్చే మాసం అందరికీ శ్రావణమాసంలో పూజలు వ్రతాలు, చేస్తూ దేవాలయాలు ను సందర్శించుకునే మాసం అని అన్నారు శ్రావణమాసంలో పెళ్లిళ్లతో పాటు ఇళ్లలో నోములు, మంగళగౌరి వ్రతాలు, వరదక్ష్మి వ్రతాలును స్త్రీలు ఆచరిస్తుంటారు .అమ్మవార్ల ఓడి బియ్యం సమర్పించే మాసం. గృహ ప్రవే షాలకు మంచి రోజులు ఏర్పాట్లు చేసుకుంటు ంటారు. పెళ్లిళ్లకు శుభదినాలు కావడంతో ప్రజలు ముహూర్తాలను వేద పండితుల వద్దకు వచ్చి ఖరారు చేసుకుంటున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడం తో అందరికీ ఆనందంగానే ఉంటుందని అన్నారు ఫంక్షన్ హాళ్లు, టెంట్లు, డిజె. సౌండ్లకు బ్యాండ్ మేళాలకు, పెళ్లి పందిళ్ల కు ఇప్పటి నుంచే అర్డర్లు గురించి స్నేహితులు బంధువులు మిత్రులు కు తెలియజేసుకుని అప్పటికి చాలా. బుకింగ్ చేసుకుంటున్నారు. పెళ్లిళ్ల కొరకు వధూవరులకు బంగారం కొనాలని అనుకునేవారి కి మాత్రం బంగారం ఏమాత్రం తగ్గడం లేదనీ తగ్గుతుందా లేదా అని ఆరా తీస్తున్నారు. కొందరైతే ఇప్పటికే బంగారాన్ని చేయించు కుంటున్నారు. ఈ శుభవేడుకలు ఆగస్టు సమయంలో ప్రత్యేక రాఖీ పౌర్ణమి, కృష్ణాష్టమి లాంటి పండగలకు కూడా ఇప్పటి నుండే ఆయా మందిరాలలో సందళ్లు మొదలయ్యాయి అని అన్నారు ఈ పెళ్లిళ్లతో అందరికి పని వాళ్ళకి ఒక పని కల్పిస్తుందని ఆయన అన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్యరాజంపేట**



పట్టణ, గ్రామాలలో హిందువులు ప్రకృతిని అంతగా పూజిస్తారు అనే మాటకి ఈ పండగ ఒక నిదర్శ నం. హిందువులు చెట్టుని, పుట్టని, గాలిని, అగ్నిని, సూర్యుడిని అన్నిటిని ఒక దేవతగా పూజించ డమే కాకుండా వాటికి ప్రత్యేక రోజులలో పండగగా జరుపుకో వడం అనేది ఆనవాయితీగా వస్తుంది. అదేవిధంగా రాజంపేట మండలం లో మంగళవారం రోజున నాగుల పంచమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి భక్తులు నాగ దేవత ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇళ్లకు చేరుకున్న భక్తులు తమ సోదరీమణులు సోదరులకు కళ్ళను కడిగారు. అనంతరం ఒకరినొకరు పండగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఉ దయం నుంచి భక్తులు ఆలయాలకు చేరుకోవ డంతో ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిట కిటలాడాయి, అదేవిధంగా విష సర్పాలను పూజించే ఆనవాయితీ హిందువుల్లో మాత్రమే ఉంది. పాములు ఆ పరమేశు ని మెడలో హారంగా, విష్ణుమూర్తికి పనుపుగా ఉన్నందున వాటికి ప్రత్యేక పూజలు జరుపుతారు. వాటి నుండి ఎలాంటి హాని జరగవద్దని వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఈ నాగుల చవితి ప్రత్యేకత అని తెలుస్తుంది..

## అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి..

**సూర్య- నవీపేట్**



ఇటీవల కాలంలో జిల్లాలో తాళం వేసి ఉన్న ఇండ్లలో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయి కాబట్టి మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వినయ్ కుమార్ మంగళవారం సూచించారు. ఊరెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుం టామని తెలిపారు. శుభకార్యాలు, విహార యాత్రలు, బంధువుల ఇండ్లకు వెళ్లే సందర్భంలో విలువైన వస్తువులు ఉంటే బీరువా, అల్మారాల్లో కాకుండా ఎవరు గుర్తుపట్టని ప్రదేశాల్లో పెట్టుకోవడం. బంధువులు లేదా తెలిసిన వారు ఇండ్లలో భద్రపరచుకోవడం మంచిదని అన్నారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా తిరిగినట్లు కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరినారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నాగుల పంచమి సందర్భంగా ఆవుపాల వితరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు నాగుల పంచమిని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారు ఆవు పాల వితరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, ప్రెసిడెంట్ శంకర్ మాట్లాడుతూ పవిత్రమైన నాగుల పంచమి రోజున ఆవుపాలని వితరణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని సుమారు 100 మందికి పైగా ఈ ఆవుపాలని ఈరోజు పంచడం జరిగిందని ఈ ఆవు పాలని వితరణ చేయడం వల్ల కాలనీవాసులు మరియు కామారెడ్డి ప్రజలు ఆనందం వ్యక్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి , ప్రెసిడెంట్ శంకర్ , సెక్రటరీ కృష్ణ హరి, ట్రెజరర్ రమణ, రాజనర్సింహారెడ్డి, బాలకిషన్, నాగభూషణం, సుధాకర్ రావు, అమర్,తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం నాగుల చవితి వేడుకలను భక్తులు సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో ఆలయాలలో పూజలు చేయడంతో పాటు పుట్టలలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. నాగుల చవితిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల లింగం గుట్ట శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో శ్రీ శనీశ్వర సహిత స్వయంభు శివాలయ ంలో నాగుల చవితి పండగను పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యం సమర్పించి, పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రామారెడ్డి ఇసన్నపల్లి కాల భైరవ స్వామి ఆలయంలో హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి మంగ ళవారం ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు కుటుంబ సమేతంగా ఆమె స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మేయర్ కు అర్చకులు కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు ఆలయానికి తొలిసారిగా విచ్చేసిన మేయర్ కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారికి తీర్థప్ర సాదాలు అందజేశారు కాశీ క్షేత్రం తర్వాత ఇసనపల్లిలోనే కాశి క్షేత్రం తర్వాత దక్షిణ భారత దేశంలో ఉన్న ఏకైక కాలభైరవ స్వామి ఆలయము ఇదేనని గ్రామస్తులు చెబుతారు కార్తీక రోజు శ్రీ కాలభైరవ స్వామి జయంతిని ఇక్కడ ఘనంగా జరుపుకుంటారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చేసావే అడిగి దర్శించుకుంటారు. ఆమె వెంట ఆలయ కమిటీ ఈవో ప్రభు అర్చకులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మ హాత్య

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ – జన్క%శీ%పేట్ రైల్వే స్టేషన్ల మధ్య రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి సోమవారం రాత్రి ఆత్మ హత్యకు పాల్పడ్డారని రైల్వే ఎసై సాయి రెడ్డి తెలిపారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ చందాన్ కుమార్ పిర్యాదుతో కేసు నమోదు చేశారు. మృతుడు తెల్ల చొక్కా లుంగీ ధరించి ఉన్నాడని, మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురీకి తరలించమని పేర్కొన్నారు. సంబంధికులు ఠనాలో సంప్రదించలన్నారు.

## ఫీజు చెల్లింపు గడువు ఆగష్టు 5

**సూర్య - మోపాల్**

సెప్టెంబర్ లో జరిగే పదోతరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లింపు గడువును ఖరారు చేసినట్లు డీఈహెూ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 5వ తేది వరకు సాధారణ రుసుంతో, రూ 25,అపరాధ రుసుముతో 10వ తేది, రూ 50 రుసుముతో 15,తత్కాల్ రుసుముతో అదే నెల 18వ తేది వరకు అవకాశముందని పేర్కొన్నారు. పూర్తి వివరాలను ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త రవీందర్ ను (9908896096) సంప్రదించలన్నారు.

## ట్రిపుల్ ఐటీకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండకు చెందిన బొట్ల స్ఫూర్తి ఎంపిక

**సూర్య బాల్కొండ**



రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాల జీస్(ఆర్జీయూకేటీ) పరిధిలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌ల్లో అడ్మిషన్లకు సంబంధించి చివరి విడతలో సోమవారం షెడ్యూల్ విడుదలైంది. మహబూబ్ నగర్ క్యాంపస్‌ల్లో 2025 సీటు సాధించినందుకు మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ , ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందిం చారు. దీనితో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఆరుగురు విద్యా ర్థులు ఈ సంవత్సరము 2025-26 త్రిబుల్ ఐటీ లో ప్రవేశం పొందారు.

## నాగుల పంచమి వేడుకలు

**సూర్య బీబీపేట్**



మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు సమీ పంలో ఉన్న ఆలయాల దగ్గర ఉన్న పుట్టల దగ్గరికి చేరు కొని పుట్టలో పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగదేవతను కష్టాలను తీర్చి, సుఖసంతోషాలను కలగాలని అని కోరుకున్నారు.

# హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

**- ఎస్ ఈ శ్రవణ్ కుమార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వినియోగదారుల హెచ్ టి. 11 KV , 33 KV ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని కామారెడ్డి.. సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ N. శ్రవణ్ కుమార్ స్పష్టం చేశారు. హెచ్ టి. 11 KV , 33 KV, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరుకు మరింత సరళీకృతం చేయడానికి హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఇందులో భాగంగా 11 KV వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి.ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 KV వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి.ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు. ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు TGNPDCL పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో HT దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ (UID) ఉత్పన్నమవుతుంది . అలా వచ్చిన కొత్త దరఖాస్తులు TGNPDCL యొక్క సంబంధిత సర్కిల్‌లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ ADE/కమర్షియల్ అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు.దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11KV , 33 KV ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని , ADE/కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్‌ను సందర్శిస్తారు. 33 KV మరియు ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు. ఇక 33KV ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్‌లైన్‌లో సంబంధిత CE/కమర్షియల్ & RAC/TGTRANSCO హైదరాబాద్ కి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుంది. 11KV వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు ఆ సూచనలు వినియోగదారునికి SMS రూపేణా పంపబడు తుంది. అలాగే 33 KV, ఆపై వోల్టేజి దర ఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు . దీని వలన అత్యంత పార దర్శకత పెరుగుతుందని, వినియోగదారు లకు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటి కప్పుడు SMS రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు .

## దేవాలయ అసైన్డ్ భూములను రక్షించండి

**- CPM ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములు దేవాలయ భూములు అసైన్డ్ భూములను కబ్జాల నుండి రక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల ప్రభుత్వ భూములు దేవాలయ భూములు ఆక్రమణకు గురవుతు న్నాయని రియల్ ఎస్టేట్ వారు కబ్జాలు చేస్తూ వెంచర్ల ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. బిక్నూర్ సిద్ధ రామే శ్వర టెం పుల్ సంబంధించిన వెయ్యి ఎకరాల భూమి మాచారెడ్డి చౌరస్తా వెంకటేశ్వర టెంపుల్ భూములు నగర రామయ్య భూములతో పాటు జంగ ంపల్లి గ్రామ ంలో 1200 ఎకరాల అసైన్డ్ భూమి కబ్జాకు గురైన దీనిని రక్షించాలని మంత్రి గారిని కోరడం జరిగిందిదేవాలయ భూముల ఆక్రమణ ల వెనక రాజకీయ పరికబడి ఉన్న నాయకులు ఉన్నారని వారి చెర నుండి భూముల సర్వే చేసి కాపాడాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో చెరువులు కుంటలు కూడా కబ్జాలు చేస్తున్నా రని జిల్లా అధికార యంత్రాంగం చూసి చూడనట్టు ఉంటుందని అన్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో అశోక్ నగర్, పాతరాజంపేట్ దగ్గర రైల్వే బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని ఆటోనగర్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని అన్నారు. అదేవిధంగా జిల్లా కేం ద్రంలో మధ్యలో ఆగిన సమీకృత మాంసం మార్కెట్ , కూరగా యల మార్కెట్ ని పున ప్రారంభించి త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేయాల ని కోరారు. వెంటనే పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రివర్యులతో కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ మోతీరామ్ నాయక్ కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ లు పాల్గొన్నారు.

## పరుగు పందెం పోటీలలో సత్తా చాటిన క్రీడాకారుడు

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రానికి చెందిన భరత్ రాజ్ పరుగు పందెం పోటీలలో గోల్డ్ మెడల్ సాధించాడు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 8 వందల మీటర్ల పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలువగా గోల్డ్ మెడల్ సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మోడల్ అధికారి షేక్ సలాం యువకుడు భరత్ రాజును అభినందించాడు.

## మా భూములు మాకు ఇప్పించి.. రక్షణ కల్పించండి...


**సూర్య బోధన్**



తెలంగాణ రైతు సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్‌కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. నిజామాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పోతంగల్ మండలం, పోతంగల్ గ్రామ శివారు సర్వే నంబర్ 632 34 పరిధిలో భూములను సబ్ డివిజన్ చేసి ఇవ్వాల్సిందిగా కోరారు. మేము అనగా గ్రామం పరిధిలో సర్వేనెంబర్ 332 మరియు 34 పరిధిలో భూములను పేదలకు 1991లో అప్పటి ప్రభుత్వం పట్టాలు జారీ చేసింది. ఇందులో దళితులు గిరిజనులు, అత్యంత పేదలకు వ్యవసాయం చేసుకొనుటకు జీవనం కొనసాగిస్తున్నామని, కొందరు ధనిక రైతులు తమ పొలాన్ని బలవంతంగా దున్నుకుంటున్నారన్నారు.ఈ విషయం పై అడిగితే తమ పైన దురుసుగా దౌర్జన్యాలకు గొడవలకు రావడం జరుగుతుందని, ఈ విషయం గతంలో మీ దృష్టికి తీసుకువచ్చే తర్వాత మొత్తం భూమి సర్వే చేసి ఇచ్చారు, కానీ ఎవరి భూమి అనేది సబ్ డివిజన్ చేయలేదన్నారు. వెంటనే సబ్ డివిజన్ చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రక్కనగల ధనిక రైతులపై చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ విషయం సంబంధించిన పోలీసులు రెవిన్యూ సిబ్బంది విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జంబిశెట్టి శంకర్ గౌడ్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యేషాల గంగాధర్, బాధితులు శకుంతల, ఎం శంకర్, అభి షాప్, ఖాదర్ బి, చాకలి సాయన్న, మేదరి నారాయణ, మేదరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాపూర్ అయ్యప్ప సన్నిధానానికి విరాళాల వెల్లువ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ అయ్యప్ప సన్నిధానానికి మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు సమర్పించారు. గ్రామానికి చెందిన ఏనుగు శోభ బాపురెడ్డి 25 వేల 5 వందల 55 రూపాయలు, తిప్పాపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు విజయ వెంకట్ రెడ్డి 11 వేల ఒక వంద 16 రూపాయలు, మాజీ సొసైటీ చైర్మన్ వంగేటి సువర్ణ నర్సారెడ్డి 11 వేల ఒక వంద 11 రూపా యలు, నాగర్తి కీర్తి రెడ్డి 15 వేల రూపా యల ఆర్థిక సహాయాన్ని అందజే శారు. ఈ సందర్భంగా అయ్యప్ప సన్నిధా న కమిటీ సభ్యులు విరాళ దాత లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు స్వాగతం పలికిన నాయకులు

**సూర్య- బిక్కనూర్**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల ఇన్చార్జి మంత్రి సీతక్కకు, ప్రభుత్వ సల హాదారు షబ్బీర్ అలీకి టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మండల కేంద్ర శివారులో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసే విధంగా కార్యకర్తలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి ఉన్నారు

## మానవీయ మహాకవి డా. సి.నారాయణరెడ్డి


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలుగు శాఖ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల(ఏ ), కామారెడ్డి లో జ్ఞానపీఠ అవార్డ్ గ్రహీత డా.సి. నా. రె జయంతి సభ మంగళవారం ఘనంగా నిర్వహించారు. కవి సింగిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాన్నికి పూల మాలాంకరణ అనంతరం జరిగిన జయంతి సభకు తెలుగు శాఖాధ్యక్షులు డా. పి విశ్వప్రసాద్ అధ్యక్షత వహించి తెలుగులో జ్ఞానపీ ఠ అవార్డు పొం దిన రెండవకవి సి. నా. రె అనీ కొనియాడారు. ముఖ్య అతిథి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు ఆధునిక కవిత్వంలో కర్పూర వసంతరా యలు, నాగార్జున సాగరం మొదలైన గేయ కావ్యాలతో డా. సి. నా. రె తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు, పరులకు పాటుపడడం మించిన ప్రయోజనం మానవ జీవితాన్నికి లేదనే విషయం గజల్ లో సి. నా. రె పలికించారన్నారు. హిందీ అధ్యాపకులు డా. జి శ్రీనివాసరావు సినిమా గీతాలలో సి. నా. రె జీవితాన్నికి, సమా జాన్నికి సంబంధించిన విషయాలు అద్భుతమైన పాటలుగా మలిచారన్నా రు,తెలుగు పరిశోధకు లకు సి. నా. రె. పరిశోధక గ్రంథం దిక్సూచిగా ఉందన్నారు. ఈ సమావేశాన్నికి అధ్యాపకులు రవి, మల్లేష్, ఆంజనే యులు,డాక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సంగం తండాలో భూభారతి సర్వే..

**సూర్య- నసురుల్లాబాద్**



బాన్సువాడ నియోజ కవర్గం నస్రుల్లాబాద్ మండలం సంగం తండాలో మంగళ వారం అధికారులు భూభారతి సర్వే నిర్వ హించారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తండాలో పర్యటించారు. భూభారతిలో దరఖాస్తు చేసుకున్న రైతుల భూమి సర్వే వివరాలను తెలుసుకున్నారు. సర్వే నివేదికల ను ఉన్నత అధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ మధు, నసురుల్లా బాద్ మాజీ ఎంపీపీ విట్టల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



మండల కేంద్రం లో బిజెపి మండల నాయకులు, కార్యకర్తల మధ్య అంగరంగ వైభవం గా పార్టి కార్యాలయాన్ని బిజెపి నియోజవర్గ ఇంచార్జి మల్లికార్జున్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్, పార్టి సీనియర్ నాయకుడు ముస్కు భూమేష్, నిమ్మల శీను,జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు ముస్కు నర్సయ్య, విక్రమ్,నర్సయ,గోపినాథ్, దిలీప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజుల జైలు శిక్ష

**సూర్య - నవీపేట్**

మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతు పట్టుబడిన మహారాష్ట్ర ఉమ్రి గ్రామానికి చెందిన నాగనాథ్ గంగారం మికెల్ (35) ను మంగళవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం 4 రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వినయ్ కుమార్ మాట్లాడుతూ.. తాగి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# వైభవోపేతంగా నాగుల పంచమి వేడుకలు

## - ఆలయాల్లో భక్తులు సందోహం - పాము పుట్టల వద్ద మొక్కులు తీర్చుకున్న మహిళామణులు
## - వివిధ గ్రామాల్లో నాగుల పంచమి విశిష్టతను భక్తులకు వివరించిన పూజారులు

**సూర్య మోర్తాడ్**

నాగుల పంచమి వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో అత్యంత వైభవోపేతంగా జరిగాయి. మహిళా మణులు పాము పుట్టల వద్దకు వెళ్లి నాగదేవతకు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. నాగుల పంచమి ప్రాశస్త్యాన్ని ఆయా గ్రామాల్లోని ఆలయ పూజారులు భక్తులకు వివరించి పూజలు చేయించారు. మోర్తాడ్ లోని అత్యంత పురాతనమైన బాగులోని హనుమాన్ ఆలయంలో ఉన్న పాముల పుట్ట వద్ద భక్తులు బారులు తీరారు. పుట్టకు పాలు పోసి జొన్న పేలాలను, ఆరగింపు చేశారు. ఆలయంలోని ఆంజనేయ స్వామికి ఉదయమే అభిషేక అర్చన కార్యక్రమాలు నిర్వహించిన ఆచార్యులు భక్తులకు గోత్రనామాలతో సంకల్పం చేయించి, పూజలు చేయించారు. పాలెం గ్రామంలోని నాగమ్మ ఆలయంలో నాగుల పంచమి సందర్భంగా విశేషమైన అభిషేకాలు,అర్చనల కార్యక్రమాన్ని



ప్రముఖ వేద పండితులు బంగారు నంది అవార్డు గ్రహిత సాహసం రంజిత్ కుమార్ శర్మ వేదోక్తంగా నిర్వహించారు. నాగ పంచమి గరుడ పంచమి ప్రాశస్త్యాన్ని వివరించారు. గ్రామకమిటీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి తోడ్పడుతూ అధికంగా భక్తజనులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మోర్తాడ్ లోని యానం కాలనీ లోనూ పాములు పుట్ట వద్ద బారులు తీరిన భక్తులు , ప్రత్యేక పూజలు చేశారు.

**సోదర ప్రేమ అద్భుతం**

నాగుల పంచమి పర్వదినాన అక్కా, చెల్లెళ్ళు, వారి సోదరులకు కళ్ళు కడగడం ఆనవాయితీగా సాంప్రదాయంగా వస్తుంది. ఇందులో భాగంగానే పాము పుట్టపై పోసిన పాలలో కొంత భాగాన్ని మిగిల్చుకొని, ఇంటికి చేరుకున్నాక అన్నదమ్ములను కూర్చోబెట్టి వారి కళ్ళు కడిగి సోదర ప్రేమను చాటుకుంటారు. దేవుని ఆశీస్సులతో అందరూ సుఖంగా ఉండాలని, సోదరిమణులు ప్రార్థన చేస్తారు. సోదరిమణులందరికీ సోదరులు కట్న కానుకలు చెల్లించి, ప్రేమను చాటుకుంటారు. శ్రావణమాసం కావడంతో మోర్తాడ్ లోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో విశేషమైన అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు. స్థానిక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాసంలో అన్ని రోజులు పుట్టపర్తి సాయి భక్తమండలి ఆధ్వర్యంలో భజనలు చేయనున్నాట్లు ప్రకటించి భజనలు చేస్తున్నారు. మొత్తానికి నాగుల పంచమి వేడుకలు అత్యంత వైభవంగా నేత్రపర్వంగా జరగడం భక్తి పారవశ్యానికి అద్దం పట్టింది.

## జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ జిల్లా స్థాయి జూనియర్స్ మరియు సీనియర్స్ అండర్ 14 16 18 20 మెన్, ఉమెన్స్, సెలక్షన్స్ ఉదయం హాలో 8.00గంటలకు ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రారంభించబడినవి ఇందులో జిల్లా వ్యాప్తంగా దాదాపు 1300 మందికి పైచిలుకు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలకు ప్రారంభానికి ముగింపుకు కార్యక్రమానికి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా డీఈవో రాజు, నోడల్ అధికారి షేక్ సలాం, డివైఎస్ఓ జగన్నాదం,, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్, పట్టణ దేవునిపల్లి ఎస్సై టు భువనేశ్వర్ రావు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్ దత్తాద్రి అలి ఉల్లా నవీన్, మహేష్, తదితరులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మంచి ప్రతిభ చూపిన క్రీడాకారులకు జిల్లా స్థాయి మెడల్స్ సర్టిఫికెట్స్ తో పాటు అతిధుల ద్వారా అందజేయడం జరుగుతుందని అలాగే రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది.వీరు వచ్చేనెల హన్మకొండ లోని జే ఎన్ స్టేడియంలో మూడు నాలుగు తేదీల్లో పాల్గొనడం జరుగుతుందని కార్యదర్శి డాక్టర్ కేపీ అనిల్ కుమార్ తెలిపారు.

## ఎరువుల దుకాణాలను తనఖీ చేసిన అధికారులు

**సూర్య పెద్ద కొడప్గల్**



మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ ,ఎస్.ఐ మంగళవారం నాడు తనఖి చేపట్టారు.తనిఖీలో భాగంగా ఎరువుల దుకాణ గోదాములో నిల్వ ఉన్న ఎరువుల స్టాకు ను రికార్డులను పరిశీలించారు. అధికారులు తనఖి చేస్తున్న సమయంలో రైతులు వచ్చి అధికారులకు దుకాణదారులు ఎరువులను అధిక ధరలను విక్రయిస్తున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు.సహకార సంఘం లో ఎరువు ల కొరత ఏర్పడినపుడు దీన్ని ఆసరా చేసుకుని యూరియా ఒక బస్తా 271 రూపాయలు కాగా 300 నుండి 350 రూపాయలకు అధిక ధరలకు రైతులకు ప్రయివేట్ దుకాణ దారులు ఇష్టం వచ్చినట్లు రైతులను దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తనిఖీలో రైతుల నుండి వచ్చిన పిర్యాదులను దృష్టిలో పెట్టుకొని అధిక ధరలకు విక్రయించిన దుకాణ యజమానులపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కిషన్,తహసీల్దార్ దశరథ్, ఎస్.ఐ అరుణ్ కుమార్,పోలీస్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి మన లక్ష్యం

**- గ్రామపంచాయతీలో ప్రజలకు ఎటువంటి సమస్యలు, రాకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**- డిఎల్పిఓ సురేందర్ - ఎంపీడీవో అతినారపు ప్రకాష్**

**సూర్య ఎల్లారెడ్డి**



గ్రామపంచాయతీలో అభివృద్ధి మన లక్ష్యంగా, గ్రామ ప్రజలకు సమ స్యలు తలెత్తకుండా వీదుల్లో నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వహించాలని డిఎల్పిఓ సురేం దర్, ఎంపీడీవో అతి నారపు ప్రకాష్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎల్లారెడ్డి మండల పరిషత్ అధికారి అతి నారపు ప్రకాష్ ఆధ్వర్యంలో మం డల లోని 31 గ్రామపంచాయతీల కార్యదర్శులకు ఓరియంటేషన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పంచా యతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించి విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా . అభివృద్ధి మన లక్ష్యంగా కొనసాగాలని మండల పరిషత్ అధికారి అతి నారపు ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ప్రకాష్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వైఖరి మార్చుకోవాలి

**- బీజేపీ కి బీసీలు కావాలో అగ్రవర్ణాలు కావాలో..?**

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత**

**సూర్య ఎల్లారెడ్డి**



బీసీ రిజర్వేషన్లకు సహక రించబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేదంటే తెలంగాణలో బీజేపీ నాయకులను తిరగనిచ్చేది లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుచింతల శంకర్ నేత ఒక ప్రకటనలో పేర్కొన్నారు మంగళవారం ఎల్లారెడ్డిలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నాలుగు దశాబ్దాల ఉద్యమ ఫలం సాకారమయ్యే దశలో బీసీల మన మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా రామచందర్ రావు మాట్లాడడం సరికాదన్నారు. రిజర్వేషన్లపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఉమ్మడి నిర్ణయం తీసు కోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ సవరణ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు సాధ్యమైనప్పుడు, బీసీ రిజర్వేషన్లకు ఎందుకు సాధ్యం కాదని అన్నారు బీజేపీకి బీసీలు కావాలో, అగ్రవర్గాలు కావాలో తేల్చుకోవాలని తెలిపారు .

## లయన్స్ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఆర్మూర్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ పుణ్యరాజు 20 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లయన్స్ ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చాకులింగం, జిల్లా అధ్యక్షుడు జ్ఞాన సాగర్ రెడ్డి, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి..

**సూర్య- బాన్సువాడ రూరల్**



హిందూ పండుగలో నాగుల చవితి ఒక విశిష్టత ఉంది. తెలంగాణ ప్రాంతంలో నాగుల పంచమినీ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. మంగళవారం బాన్సువాడ నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లో పంచమి ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు పుట్టలో పాలు పోయడానికి పంట పొలాలు, ఆలయాలకు తరలి వెళ్లారు. నాగుల పంచమి సందర్భముగా పలువురు ఆవుపాలను ఉచితంగా పంపిణీ చేశారు. మహిళలు పుట్టల వద్ద పాలు పోసి పూజలు నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని అక్క చెల్లెలు అన్నదమ్ముల కళ్ళను, కాళ్ళను పాలతో కడిగారు. సర్ప దోషము, రాహు దోషమున్నవారు శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు చేశారు.

## నసురుల్లాబాదులో ఘనంగా నాగుల పంచమి

**సూర్య- నసురుల్లాబాద్.**



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలో మంగళవారం నాగుల పంచమినీ ఘనంగా జరుపుకున్నారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి, పసుపు ,కుంకాలు, పాలు తీసుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యవసాయ పొలాలు, ఆలయాల్లోని పుట్టల వద్ద పాలు పోసి పూజలు చేశారు. ఆడపడుచులు అన్నదమ్ములకు పాలతో కాళ్లు కడిగి ఆశీర్వాదం తీసుకున్నారు. మిఠాయిలు తినిపించుకుని పండగ సంబరాలు చేసుకున్నారు. మండలంలో ప్రతి గ్రామంలోనూ పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## పోస్టల్ టెక్నాలజీతో చేయూత పెన్షన్ల పంపిణీ..

**సూర్య రాజంపేట**



కామారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శోభారాణి గారి ఆధ్వర్యంలో అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ వినియోగిస్తూ రాజంపేట మండల కేంద్రంలో చేయూత పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలిముద్ర స్థానంలో ఫేస్ రికగ్నిషన్ విధానం ద్వారా లబ్ధిదారుల గుర్తింపు జరిపి, వారికి పెన్షన్లు అందజేయడం విశేషం. ఆధునిక సాంకేతికతతో లబ్ధిదారులకు మరింత సురక్షితంగా, వేగంగా సేవలు అందడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం మురళి గౌడ్, ఎంఓ వెంకట్రాంరెడ్డి, సిబ్బంది రాము, రవి తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఈ విధానానికి సానుకూలంగా స్పందించారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

**సూర్య మాక్లూర్**



మండలంలోని బోర్గం (కే) గ్రామంలో మంగళవారం రైతులకు ఆర్మూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కల్పించారు.అనంతరం అమ్రాద్ గ్రామంలో గంగమోహన్ అనే రైతు నాటిన ఆర్డిఆర్ 1200 వరి పంటను సందర్శించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని పద్మ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గర్వించదగ్గ మహాకవి సినారె

## - ఘనంగా సినారె జయంతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం గర్వించదగ్గ మహాకవి డాక్టర్ సినారె జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు తెరవే ఆధ్వర్యంలో ఘనంగా సినారె జయంతి కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ గర్వించదగ్గ మహాకవి సినారె ప్రతి రచనలోనూ ప్రకృతి పెనవేసుకొని ఉంటుందని వర్ణనలు ఆకట్టుకుంటూ సాగుతాయని యువతరానికి సినారే కవిత్వం ఎంతో ఆదర్శమని తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు. మంగళవారం జులై 29న జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సినారె జయంతిని కామారెడ్డిలోని కర్షక్ బీఈడీ కళాశాలలో తెరవే ఆధ్వర్యంలో నిర్వహించారు. సినారె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. గఫూర్ శిక్షక్ మాట్లాడుతు సినారె రాసిన విశ్వంభర జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకొని తెలంగాణ ప్రాంతానికి ఎంతో కీర్తి గౌరవాన్ని సంపాదించి పెట్టిందని సినారె రచనలు చైతన్య ప్రతీకలనీ ఆయన జీవితం ఎంతో మంది యువ కవులకు ఆదర్శమని సినారె రచనలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. నా ఇంటిపేరు చైతన్యం కవిత్వం నా మాతృభాషగా ప్రకటించుకున్న మహాకవి సినారె ఎన్నో ప్రక్రియలు తన ప్రతిభను చాటి అందరినీ మెప్పించారనీ ఎన్నో పదవులను అలంకరించి తెలంగాణ గర్వించే విధంగా సాహిత్య సృజన చేసిన మహనీయుడు సినారె అని అన్నారు. అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనం కార్యక్రమంలో కవులు కవిత గానాలు చేశారు. సినారె రాసిన పాటలను పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో కవులు లింగం నాగభూషణం సుధాకర్ సాయిప్రభ బాలరాజయ్యా చంద్రకాంత్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య రెంజల్**



శ్రావణమాసంలో వచ్చే నాగ పంచ మి రోజున నాగ దేవతలను పూజి స్తే నాగదేవత అనుగ్రహం పొంద డమే కాకుండా అనేక రకాల దోషాల నుంచి విముక్తి లభిస్తు oదని భక్తుల విశ్వాసం. మండల ంలో మంగళవారం నాగులను పూజించి, గోధుమలతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. పగల ంతా ఉపవాసం ఉండి, రాత్రికి ఆహారం తీసుకుంటారు. నాగ పంచమి రోజున నాగులను పూజించినవారికి విష బాధలు ఉండవు. పవిత్రమైన ఈ రోజున సర్పస్తోత్రాన్ని పారాయణం చేసిన వారికి ఇంద్రియాల వల్ల ఏర్పడే రోగాలు బాధించవు. సంతానం లేని దంపతులు నాగపూజ చేస్తే వంశాభి వృద్ధి, కార్యసిద్ధి కలుగుతుంది. కాలసర్ప, నాగదోషాలు తొలగిపోతాయి. అక్క, చెల్లెలు, అన్నదమ్ములకు కండ్లను కడుగుతారు. సంప్రదాయ ఆచారం మేరకు తరతరాల నుండి ఆడపడుచులకు నూతన వస్త్రాలను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆడపడుచులు, మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్న మహిళలు

### - నాగుల పంచమి పండగ సందర్భంగా పుట్టల వద్ద మహిళలు..!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలో మంగళవారం నాగుల పంచమి సంద ర్భంగా భక్తి తో ఆయా ఆల యాలలో పూజలు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణ కేంద్రంలోని ముత్యాల పోచమ్మ, , నీలకంఠేశ్వరా లయం, లో భక్తుల సందడితో కళకళలాడింది. ఉదయం నుండి భక్తులు ఆలయానికి చేరుకుని, నాగదేవతలకు పాలు, జొన్న ప్యాలలు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిస రాలు శోభాయమానంగా అలంకరించబడి, భక్తుల ఆరాధనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్త్రీ, పురుషులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని, నాగదేవతల ఆశీస్సులు పొందేందుకు పుష్పాలు, పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. స్థానికులు ఈ పవిత్ర కార్యక్రమం ద్వారా శాంతి, సౌభా గ్యాలను కోరుకున్నారు.

## ఎరువుల దుకాణం తనిఖీ చేసిన అధికారులు

**సూర్య రెంజల్**



మండలంలోని పలు ఎరువుల దుకాణం మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్,ఎస్సై చంద్రమోహన్ లు తనిఖీ చేపటా ్టరు. మంగళవారం ఎరువుల దుకాణంలో నకిలీ మందులు, నకిలీ విత్తనాలు ఇతర వాటిని విక్రయిస్తూ రైతులకు మోసం చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో అధికారులు స్పందించి తనిఖీలు చేసి ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ సంబంధించిన అధికారుల ఆదేశాల మేరకే పురుగుల మందులను విక్రయించాలని సూచించారు. నకిలీవి విక్రయించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీ నిర్వహణలో వ్యవసాయ శాఖ సిబ్బంది, వ్యాపారస్తులు ఉన్నారు.

## ఉద్యాన శాఖ అధికారుల సంయుక్త పర్యటన

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని కొండా పూర్ గ్రామంలో రైతు విఠల్ పాలిహౌస్‌ను జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ బాబు పరిశీలించారు. ఈ సందర్శనలో సైంటిస్ట్ మహేందర్ (పసుపు పరిశోధన స్థానం, నిజామాబాద్), జిల్లా హార్టికల్చర్ అధికారి జ్యోతి, హార్టికల్చర్ ఆఫీసర్ సంతోషి రాణి, సుమన్, స్థానిక రైతులు పాల్గొన్నారు. ఆయిల్ పామ్ సాగుపై సమీక్ష చేపట్టారు. డ్రిప్ స్టాప్ వ్యవస్థను పరిశీలించారు. రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి పెట్టా లని, ఉద్యాన శాఖ అందిస్తున్న రాయితీలను పూర్తిగా వినియోగించు కోవాలని అధికారులు సూచించారు.

## మండలంలో ఘనంగా నాగుల పంచమి

**సూర్య నాగిరెడ్డిపేట్,**



నాగిరెడ్డిపేట్ మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి పండుగను ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే పిల్లలు పెద్దలు అందరూ తలారస్నానమాచరించి, నూతన వస్త్రాలు ధరించి, పుట్టలు,ఆలయాల వద్దకు వెళ్లి పుట్టలలో నాగ దేవతకు ఇష్టమైన చిమ్మిలి, చలిమిడి, అరటిపళ్లను, పాలను పోసి పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో గోపాల్ పెట్ తాజా మాజీ సర్పంచ్ సునీత కిరణ్, మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయంలో ఉన్న పుట్టలో పాలు పోసి నాగదేవతను పూజించుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ నాగదేవతను మొక్కుకున్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య - పెద్ద కొడపగల్**




మండల కేంద్రముతో పాటు అయా గ్రామాలలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళలు కొత్త బట్టలు ధరించి పాము పుట్టలు దగ్గరికి వెళ్లి పూజలు చేసి పుట్టలో పాలు పోశారు.ఇంటి వద్ద కూడా పాము ఆకారంలో గోడలకు చిత్రాలు వేసి వాటికి పూజలు చేస్తూ నైవేద్యాలు సమర్పించారు.అనంతరం వారి సహోదరులకు పాలతో ఒకసారి,నీళ్లతో ఒకసారి కళ్ళను కడగడం జరుగుతుంది. అనంతరం సహోదరులు వారి అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు ఆశీర్వాదం ప్రసాదించి మిఠాయిలు తినిపించుకుంటారు. పండుగ సందర్భంగా గ్రామాలలో సాయంకాలం సమయంలో మహిళలందరూ ఒకచోటకు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో ఒకరికి ఒకరు అలై బలై చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### - టిపిసిసి అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచే విధంగా పార్టీ కార్యకర్తలను క్షేత్రస్థాయిలో సిద్ధం చేయాలని, ఏఐసీసీ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు. మంగళవారం టిపిసిసి జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి హైదరాబాదులో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు. అనంతరం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని, ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రేషన్ కార్డుల పంపిణీ పార్టీ నాయకులు అధికారులతో కలిసి పంపిణీ చేయాలని సూచించారు.

## ఇసన్నపల్లిలో సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఇసన్నపల్లి ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో మంగళవారం సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలను వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి హేమిమా ఆదేశాల మేరకు మధుమేహం, రక్త పోటు వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అనుమానం ఉన్న వారి రక్త నమూనాలను ఆస్పత్రికి పంపించినట్లు ఎం.ఎల్ హెచ్ పి ప్రశాంత్ చెప్పారు.30 సంవత్సరాల పైబడిన వారు ఆరోగ్య సిబ్బందికి సహకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఏఎన్ఎం యశోద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయ డంక మోగించాలి

### - కేంద్ర మంత్రిని కలిసిన పైడి ఎల్లారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి విజయ డంక మోగిస్తానని రాష్ట్ర బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని వారు సూచించారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అన్ని జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకునేలా కృషి చేస్తానని పైడి ఎల్లారెడ్డి ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డికి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిచేలా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా సూచించినట్లు పైడి ఎల్లారెడ్డి తెలిపారు.

## నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

**సూర్య మాక్లూర్**



గొర్రెల్లో నీలి నాలుక నివారణకు మండలంలో టీకాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు మండల పశువైద్యాధికారులు కిరణ్ దేశ్ పాండే, ఉమామ సాహేర్ పేర్కొన్నారు. మండలంలోని ఒడ్యాట్ పల్లి, మాక్లూర్ గ్రామాలలో గొర్రెలకు నీలి నాలుక నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పశువైద్యాధికారులు మాట్లాడుతూ నీలి నాలుక వ్యాధి ప్రధా నంగా నోరు,ముక్కు పొరలు మరియు అధిక జ్వరం, లాలాజలం కారడం కంటి,ముక్కు నుండి స్రావాలు, కుంటితనం కూడా ఉంటుందని నాలుక నీలం రంగులోకి మారడం తర్వాత మేత మేయలేక జీవాలు నీరసించి పోతాయని తెలిపారు.అందుకే సకాలంలో వ్యాధి సంబంధిత టీకాలు వేయి ంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వినీత, కళ్యాణి,అహ్మద్ పాషా, గంగాధర్, సికిందర్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్ లైన్ ప్రకటించిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మొదటిసారి జిల్లా అధికార యంత్రాంగంతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి విచ్చేసిన ఇంచార్జ్ మంత్రి దనసరి సీతక్క గారికి ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ లి శాలువాతో సత్కారించి పూల బుకేతో స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతు అర్బన్ నియోజకవర్గంలో గత 11 ఏళ్ల నుండి ఒక్క ఇళ్ళు కూడా గరిబోనికి లబ్దిచేకురాలేదని అన్నారు. మొదటి విడతలోనే అర్బన్ నియోజకవర్గనికి 3500 ఇండ్లు పూర్తి చేయాలనీ, జాగా లేని పేదలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుకొని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయన్నారు గత సంవత్సరం హౌసింగ్ మినిస్టర్ ఇదే కలెక్టరేట్లో సమీక్షా నిర్వహించి దసరాకే ఇండ్లు మంజూరు



చేస్తామని ఇప్పటికి అతి, గతి లేదన్నారు. మూడు నెలలో ప్రభుత్వం చొరవ తీసుకొని 3500 ఇందిరమ్మ ఇండ్ల భర్తీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మరమ్మత్తులు చేసిలబ్దిదారులకు పంపిణి చేయకపోతే ప్రజల తరుపున ఉద్యమం చేపడతాం అన్నారు అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్షకు పునుకుంటాం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం అవుతుందన్నారు రోజుకి 2 వేల మంది వస్తున్నా ఆసుపత్రిలో లిఫ్టులు పనిచేయడం లేదని, స్కానింగ్ యంత్రాలు సరిగా పనిచేయడం లేదని, వైద్యుల కొరత, వివిధ సమస్యల వలయంగా మారిన సివిల్ ఆసుపత్రి పై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలన్నారు. మదర్ & చైల్డ్ విభాగం ప్రారంభనికి నోచుకున్న వైద్యనికి నోచుకోవడం లేదన్నారు, వెంటనే సేవలందించే విదంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో ఉన్న బస్తి దావఖనలో సకల సౌకర్యా లు ఉన్నప్పటికీ డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని అన్నారు జిల్లా వైద్య అధికారి ప్రత్యేక ద్రుష్టి పెట్టలని సూచించారు. అర్బన్ నియోజకవర్గనికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. అర్బన్ నియోజకవర్గనికి ప్రత్యేక నిధులు 100 కోట్లు మంజూరు చేయాలన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అర్బన్ నియోజకవర్గం పలు సమస్యల పైన ఇంచార్జ్ మంత్రిగారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## మహిళలు, చిన్నారులకు భరోసా కేంద్రం అండగా ఉంటుంది

**- జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో బాధిత మహిళ లు మరియు చిన్నారులకు న్యాయం, భద్రత, మనోధైర్యం కల్పించే ఉద్దేశంతో భరోసా కేంద్రం విశ్వసనీయంగా సేవలందిస్తోంది. ఇందులో భాగంగా మంగళ వారం జిల్లా పరిధిలో




నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, ఇప్పటికే నమోదు అయినా POCSO మరియు రేప్ కేసుల లోని 13 మంది బాధితులకు చెక్కులను అందజేయ డం జరిగింది. జిల్లా ఎస్పీయం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బాధితుల ఆర్థిక పరిస్థితి ని పరిగణనలోకి తీసుకుని ఈ తక్షణ సహాయ నిధిని జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కే. నరసింహారెడ్డి బాధితులకు భరోసా నిధి చెక్కుల రూపంలో అందించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ:ఈ ఆర్థిక సాయంతో వారు స్వల్పంగా అయినా పునరావాసం ప్రారంభిం చగలరని ఆశిస్తున్నాం. ప్రతి మహిళా మరియు బాలిక గౌరవంగా, స్వతం త్రంగా జీవించాలన్నదే భరోసా కేంద్రం యొక్క అభిలాష అన్ని అన్నారు. అలాగే, ఈ ఆర్థిక సహాయం బాధితులు కుట్టు మిషన్లు కొనుగోలు చేయ డం, విద్యా అవసరాలు తీర్చుకోవడం, ఆరోగ్య సంబంధిత చికిత్సలు పొంద డం, స్వతహాగా జీవించేందుకు ఉపాధి సాధనాల కోసం వినియోగించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ సీఐ మురళి, రిజర్వు ఇన్స్పెక్టర్ (అడ్మిన్) సంతోష్ కుమార్, ఉమెన్ ఎస్సై జ్యోతి, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ కవిత, ఇతర భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకుల సమావేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జిల్లాల అధ్యక్షాతో తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. మధ్యాహ్నం న్యూ ఎమ్మెల్యే



క్వార్టర్స్ హిమాయత్ నగర్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్ఛార్జ్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసిసిసి సెక్రెటరీ విశ్వనాథ్ పాల్గొని ఈ సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి అజ్మతుల్లా హుస్సేన్, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్ఛార్జ్ బండి రమేష్, ఉప్పల శ్రీనివాస్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, మానాల మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, నరేష్ నాయక్ లు పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో వుండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ కామారెడ్డి జిల్లాలో అధ్యక్షులతో పాటు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల కు అండగా నిలబడతాం

**- ప్రభుత్వ మోసాన్ని ఎండగడుతాం**

**- వికలాంగుల రూ.6 వేల పెన్షన్ హామీ ఏమైంది..?**

**- ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ**

**సూర్య, నాగిరెడ్డి పేట్,**

పెన్షన్ దారుల కు అండగా నిలబడి... ప్రభుత్వ మోసాన్ని ఎండగడు తామని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ అన్నారు. మంగళవారం మండలంలోని చీనూర్ గ్రామంలో



వికలాంగులు, వృద్దులు, వితంతువుల, చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించారు, పెన్షన్ దారులను ఉద్దేశించి ఆయన మాట్లాడా రు. ఆగష్టు 5 న కామారెడ్డి లో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ నిర్వహించడం జరుగుతుందని, ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతారని అన్నారు. అవయవలో పాలతోఎలాంటి పనులుచేసు కోలేకున్నవారికి, కన్న తల్లిదండ్రులకు, తోడ బుట్టిన వారికి, జీవితభాగస్వా ములైనవారికి,ఇటు కుటుంబంలో,అటు సమాజంలో వివక్షతకు గురి అవు తున్నరని, వికలాంగులకు ఇచ్చిన హామీ లు నెరవేర్చకపోవడం బాధాకరం అని అన్నారు. అధికారం లోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6 వేలు,ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 18 నెలలు గడి చినా ఇచ్చిన హామీని అమలు చేయకుండా, పెంచిన పెన్షన్ లను ఇవ్వకుం డా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని ఇక ప్రజల్లో ఎండగడు తామని పెన్షన్ దారుల అందరికీ అండగా నిలబడుతామని తెలిపారు. ఈ కార్య క్రమం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తొంట సాయిలు మాదిగ, సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ, మాసగల్ల రాములు,బాతుల మల్లేశం,జోగోల్ల వీరయ్య దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**సూర్య మాక్లూర్**

ఆలూరు మండలం గుత్ప గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో గంగాధర్ పరిశీలించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నవటికీ ఎప్పటికప్పుడు ఫోటోలు అప్లోడ్



చేయాలని హౌసింగ్ ఏఈ ప్రశాంత్ కి అదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఈ ఆవకా శాన్ని ఇండ్లు లేని పేదలు ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాం గ్రెస్ నాయకులు జితేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి వేడుకలు

**సూర్య బీబీపేట్**

మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు సమీ పంలో ఉన్న ఆలయాల దగ్గర ఉన్న పుట్టల దగ్గరికి చేరు కొని పుట్టలో పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు.

## బీడీ స్కాలర్‌షిప్‌లకు ఆన్ లైన్ లో దరఖాస్తుల ఆహ్వానం

**- ఎంఈఓ బట్టు రాజేశ్వర్**

**సూర్య బాల్కొండ**

ప్రభుత్వ, ప్రైవేట్ మరియు ఎయిడెడ్ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న బీడీ కార్మికుల పిల్లలు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025- 26 విద్యా సంవత్సరానికి ప్రోత్సాహక స్కాలర్‌షిప్‌ల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 1 నుంచి 10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆగస్టు 31 లోగా, ఇంటర్ నుంచి డిగ్రీ, ప్రొఫెషనల్స్ కోర్సులు చదివే విద్యార్థులకు అక్టోబర్ 31 వరకు గడువు ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థి పాస్ మార్క్ మెమో, బ్యాంకు పాస్ బుక్, అధార్‌కార్డు, అదాయ, కుల ధ్రువీకరణ పత్రం, కార్మికురాలి బీడీ కంపెనీ, గుర్తింపు కార్డు, ఆపాయింట్‌మెంట్ లెటర్ ఉండాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నేషనల్ స్కాలర్‌షిఫ్ పోర్టల్ www.scholorships. gov.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. సందేహాల నివృత్తి కోసం హెల్ప్‌లైన్ నంబర్ 0120 - 6619540లో లేదా వెల్ఫేర్ కమిషనర్, లేబర్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, కేంద్రీయ సదన్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ 50001 లేదా ఫోన్ నంబర్ 040-29561297 నంబర్‌తో పాటు దగ్గరలో ఉన్న బీడీ కార్మికుల దవాఖాన భీమ్ గల్, మెడికల్ ఆఫీసర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య ( బీబీపేట)**

మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదా రులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ



చేశారు. బిబిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలానికి సంబంధించిన మాందాపూర్, కోనాపూర్, బీబీపేట్ గ్రామస్తులకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## నాగేంద్ర ఆలయంలో - నాగుల పంచమి వేడుకలు

**- తరలి వచ్చిన వేలాది మంది భక్తులు**

**- నాగేంద్రునికి మెక్కులు చెల్లిచుకున్న భక్తులు**

**సూర్య- మోపాల్,**

నగరంలోని బోయిగల్లిలో గల నాగదేవత దేవత ఆలయంలో నాగుల పంచమి సందర్భంగా తెల్లవారు జామున నుండి వేలాదిగా భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి వగదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం గంగపుత్రుల ఆధ్వ



ర్యంలో నిర్వహించే ఈ నాగుల పంచమి వేడుకలు అంగరంగ వైభావంగా జరిగాయి. 80 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ నాగదేవత ఆలయంలో పూర్వికుల కథనం ప్రకారం గతంలో ఇదే ప్రాంతంలో నాగదేవతల శిల్పాలు, శివలింగం, బహిరంగ ప్రదేశాల్లో ఉండేవాని తమ పూర్వికులు చెప్పారని నాగరాజు భక్తుడు చెప్పాడు. ఆ తర్వాత 1980-84 సంవత్సర కాలంలో గంగపుత్రులు ఏకమై ఈ ఆలయాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ ఆలయంలో నాగదేవత విగ్రహం తో పాటు, శివలింగాన్ని కూడ ప్రతిష్టించడం జరిగిందన్నారు. ఈ విదంగా ప్రతి సంవత్సరం నాగుల పంచమి రోజు నాగదేవతకు, ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. నగరంలో ఏకైక నాగదేవత ఆలయం ఉండడంతో నగర వసూలు పెద్ద ఎత్తున వచ్చి నాగదేవతను భక్తి శ్రద్దలతో పూజిస్తారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం నాగుల చవితి వేడుకలను భక్తులు సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో ఆలయాలలో పూజలు చేయడంతో పాటు పుట్టలలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. నాగుల చవితిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల లింగం గుట్ట శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్ధేశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో శ్రీ శనీశ్వర సహిత స్వయంభు శివాలయ ంలో నాగుల చవితి పండగను పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యం సమర్పించి, పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుదాం

- అధికారులతో సమీక్షలో జిల్లా ఇంచార్జి మంత్రి అనసూయ సీతక్క
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వన మహోత్సవం
- పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ, సమిష్టి కృషితో నిజామాబాద్ జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుదామని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి,, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.

మంగళవారం నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వన మహోత్సవం, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఎరువులు, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక పరిపుష్టికి చేపడుతున్న కార్యక్రమాలు, గృహజ్యోతి, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ పనితీరు తదితర అంశాలతో పాటు తాగునీరు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా అంశాల వారీగా వివరాలను కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ఇంచార్జి మంత్రి దృష్టికి తెచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన అన్ని చర్యలు తీసుకున్నామని, కలెక్టరేట్ లో, ఇతర శాఖల కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు కూడా అందుబాటులో ఉన్నాయని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వ్యాధులు ప్రబలిన సందర్భాల్లో తక్షణమే స్పందించేలా రాపిడ్ యాక్షన్ టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు. ~మాన శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. తాగునీరు కలుషితం కాకుండా, పైప్ లైన్ లీకేజీలు లేకుండా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కాటు మందు, ఇతర అన్ని రకాల ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలని, అప్పుడే వారి దృష్టికి సమస్యలు వస్తాయని, తద్వారా వాటిని పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వడ్డీ లేని రుణాలు, ప్రమాద బీమా, లోన్ బీమా తదితర ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ మహిళలందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. కాగా, సీఎంఆర్ ధాన్యం అందించకుండా అవకతవకలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్టుతో పాటు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఫాల్ట్ మిల్లులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి సమగ్ర వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పలు అంశాలను ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర రైతు, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుదం లక్ష్మి, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




**- ఇంచార్జి మంత్రికి ఘన స్వాగతం**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంగళవారం నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించేందుకు ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న సందర్భంగా మంత్రికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర జిల్లా అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. సమీక్ష అనంతరం టీఎన్జీఓ, టీజీఓ, ఇతర సంఘాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు ఇంచార్జి మంత్రిని కలిసి వినతి పత్రాలు అందజేశారు.

## నేడు హరిహర వీరమల్లు సినిమా ప్రదర్శన

**- బీజేపీ పట్టణ కార్యదర్శి బచ్చు వంశి కృష్ణ**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో జులై 30 బుధవారం రోజున శివరామకృష్ణ సినీ టాకీస్ లో బీజేపీ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రదర్శించనున్న హరి హర వీర మల్లు సినిమా టికెట్లను నిర్వాహకుడు, బీజేపీ పట్టణ కార్యదర్శి బచ్చు వంశి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు దేశ చరిత్ర కారుల, హిందూ సనాతన ధర్మాన్ని చాటి చెబుతాయన్నారు. హరిహర వీర మల్లు సినిమాను ఆదర్శంగా తీసుకొని దేశం కోసం పాటు పడాలని, భావి తరాలకు, ప్రపంచ దేశాలకు చరిత్ర కారుల దేశ భక్తిని చాటి చెప్పాలన్నారు. ప్రతీ ఒక్కరూ సినిమా వీక్షించాలని కోరారు. నాలుగు ప్రదర్శనలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రేగుల శ్రీకాంత్, మారం ప్రవీణ్ కుమార్, లక్ష్మి రాజం తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ ముందు కూలిన చెట్టు

**- తప్పిన పెను ప్రమాదం**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ఉన్న ఓ పెద్ద చెట్టు మంగళవారం ఆకస్మాత్తుగా కూలిపోయింది. సంఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందితో చెట్టును తొలగింపజేశారు. ఈ ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత మృతి

**- వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆందోళన**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఓ బాలింత మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే ఈ మృతికి కారణమని ఆరోపిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మృతురాలి బంధువులు ఆసుపత్రి ఎదుట ధర్నాకు దిగారు. వివరాలలోకి వెళితే పెద్దపల్లి పట్టణం, తెనుగు వాడకు చెందిన ఢిల్లీ హరీష్ సతీమణి ఢిల్లీ ఉమాదేవి (28) ఈ నెల 22న పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా 23న ఆడబిడ్డకు జన్మనిచ్చింది.మంగళవారం ఉదయం ఉమాదేవికి దురద రావడంతో వైద్యులు ఒక ఇంజెక్షన్ ఇచ్చారని, ఈ ఇంజెక్షన్ వికటించడంతోనే ఆమె శరీరం మొత్తం వాపులతో నిండిపోయి స్పృహ కోల్పోయిందని మృతురాలి భర్త హరీష్ ఆరోపించారు. దీనిపై వైద్యులను వివరణ కోరగా, కొన్ని రకాల కూరగాయలు, మాంసాహారం తినడం వల్ల ఇన్ఫెక్షన్ అయిందని సమాధానం చెప్పినట్లు వాపోయారు. ఆసుపత్రిలోనే ఉమాదేవి మరణించినప్పటికీ, చనిపోయిన ఉమాదేవిని కరీంనగర్‌కు తరలించడం వెనుక కుట్ర ఉందని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు.ఘటనపై మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.తమకు జరిగిన నష్టం మరెవరికీ జరగకుండా చూడాలని మృతురాలి భర్త హరీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని మృతురాలి భర్త, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. తన భార్య మృతికి కారకులైన డాక్టర్ మోహన్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సౌరయ్య లను తక్షణమే సస్పెండ్ చేయాలని,వైద్యుల నిర్లక్ష్యంపై సరైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మృతురాలి బంధువులు,అంబులెన్స్‌లో ఉన్న మృతదేహంతో జామా మసీద్ చౌరస్తా వద్ద బైటాయించి ధర్నా చేపట్టారు.మృతురాలి భర్త హరీష్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయం

**- జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్**

**సూర్య ఇందూర్**




ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్, ట్రస్మా కార్యవర్గం కలిసి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా విద్యార్థులకు సేవా కార్యక్రమాలపై అవగాహన సోషల్ సర్వీస్ ఫీల్డ్ వర్క్ ప్రాజెక్టు కి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ మాట్లాడతు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేసే కార్యక్రమాలు అందరికి స్ఫూర్తివంతమైనవని అన్నారు అలాగే విద్యార్థులకు చిన్నప్పటినుండే సేవా మార్గం వైపుగా నడిపించే దిశగా పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు కల్పించటం గోప్ప విషయం అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు చైతన్యవంతులౌతరన్నా రు అనంతరం ట్రస్మా కార్యవర్గం జయసింహ గౌడ్ మాట్లాడుతూ తమ వంతు సహకారం ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు అలాగే ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నిత్యానందం మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించటం ద్వారా మంచి ఆలోచన సన్మార్గం వైపుగా సామాజిక బాధ్యతతో విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు ఈ.సి మెంబెర్స్ మద్ది గంగాధర్, ఐలేని సంతోష్ మరియు ట్రస్మా కార్యవర్గం నర్సింగరావు, అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సీతక్క,షబ్బీర్ అలీ భరోసా!

**.సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగర జర్న లిస్టులకు నగరంలో అందు బాటు లో ఉన్న రెండు ప్రభుత్వ స్థలాలను ఇచ్చి తీరుతామని జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భరోసా ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి వారు ఆదేశాలు జారీ చేశారు. నగరం లోని గంగా స్తాన్ లోని ప్రభుత్వ భూమి రూరల్ నియోజకవర్గంలో ఉన్నం దున ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో మాట్లాడి జర్నలిస్టులకు కేటాయిస్తామని సీతక్క,షబ్బీర్ అలీ మాటిచ్చారు.. నగరంలో ప్రత్యామ్నాయంగా ఎక్కడా ప్రభుత్వ భూమి అందుబాటులో లేని కారణంగా గంగా స్థాన్ లోని ప్రభుత్వ భూమిని జర్నలిస్టులకు ఇచ్చేందుకు ప్రక్రియ ప్రారంభించాలని సీతక్క,షబ్బీర్ అలీ కలెక్టర్ కు సూచించారు. ఉర్దూ జర్నలిస్టుల కోసం అర్సపల్లి శివారు లోని నిజాంసాగర్ డిఫంక్ట్ సబ్ కెనాల్ భూమిని కేటాయించాలని వారు కలెక్టర్ ను ఆదేశించారు.గతంలో ఈ డిఫంక్ట్ సబ్ కెనాల్ భూమిను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన విష యాన్ని షబ్బీర్ అలీ గుర్తు చేశారు. మిగిలిన స్థలాన్ని ఉర్దూ జర్నలిస్టులకు ఇచ్చేందుకు వీలుగా ప్రక్రియ మొదలు పెట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు సీతక్క,షబ్బీర్ అలీ. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు జమాల్పూర్ గణేష్, పాకాల నర్సింలు,పంచరెడ్డి శ్రీకాంత్,వాగ్మరే శుభాష్, ప్రమోద్ గౌడ్,కత్తుల రాజేష్, ఇంజమూరి మధు,మండే మోహన్,భూపతి, పప్పా ఖాన్,గౌస్ ,నాయీమ్ ఖమర్,ఆనంద్ పాల్, మాజిద్, అసద్, అఫ్జల్, ఖలీద్ తదితరులు సీతక్క,షబ్బీర్ ఆలీకి వినతి పత్రం అందజేశారు.